## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

**మందస, డిసెంబరు 8(వార్త):** బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని వక్తలు అన్నారు. మందస మండలంలోని హరిపురంలో గల శాతవాహన కళాశాల ఆధ్వర్యంలో ఉద్దాన ప్రాంతమైన నారాయణపురంలో జాతీయ సేవా శిబిరం కొనసాగుతోంది. కార్యక్రమంలో భాగంగా బాల్యవివాహాలు, గుడ్-టచ్ బ్యాడ్ టచ్, సమాజంలో ఎలా నడుచుకోవాలి.. అనే అంశాలపై జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ బాల్యవివాహాలపై గ్రామాల్లో వలంటీర్లు చైతన్యం చేయాలని కోరారు. బాలికలు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ లపై అవగాహన కలిగి ఉండాలన్నారు. సమాజంలో ఎలా నడుచుకోవాలి.. సమస్యలు ఎదురైనప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. అదే విధంగా పలు అంశాలపై విద్యార్థులకు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు.

కార్యక్రమంలో శాతవాహన కళాశాల ఎన్ఎస్ఎస్ పీఓ బత్తిని శాంతారావుమాస్టర్, చైల్డ్ హెల్ప్ లైన్ జిల్లా కోఆర్డినేట్ కె.శివాజీ, హార్టికల్చర్ అధికారి పల్లి హరికృష్ణ, సివంగి వాసు, ఎన్ఎస్ఎస్ వలంటీర్స్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## 12న ధర్నా విజయవంతం చేయండి



**పలాస, డిసెంబరు 8(వార్త):** అంగన్వాడీలకు కనీస వేతనాలు ఇవ్వాలని, అన్ని మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, నాణ్యమైన సెల్ ఫోన్ లు ఇవ్వాలని, యాప్ లన్ని ఒకే యాప్ గా చెయ్యాలని డిమాండ్ చేస్తూ ఈనెల 12 న జిల్లా కలక్టర్ కార్యాలయం వద్ద చేపట్టనున్న ధర్నాను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్ గణపతి పిలుపునిచ్చారు. పలాస ఐసిడిఎస్ కార్యాలయంలో సోమవారం పిఓ పార్వతికు ధర్నా నోటిసు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తల సమస్యలను తక్షణమే ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ అధ్యక్షులు బి సునీత, నాయకులు డి సునీత,ఆర్ అప్పలనరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాద మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించండి



**సోంపేట, డిసెంబరు 8(వార్త):** కంచిలి మండలం చిల్లపుట్టుగా గ్రామంలో మే 26 తేదీన జరిగిన విద్యుత్ షాక్ ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు మరణించారని ఎప్పటికైనా బాధిత కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి సాడి శ్యాం ప్రసాద్ రెడ్డి సోమవారం విశాఖపట్నంలో ఏపీ ఈపీడీసీఎల్ చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్ ను కలసి విజ్ఞప్తి చేశారు. అప్పటి ప్రమాదంలో చిల్లో ఈశ్వర్, నులియా కృష్ణ, బాడపల్లి నందిని అనే ముగ్గురు వ్యక్తులు చనిపోయిన విషయం విధితమే. ఈ ప్రమాదానికి సంబంధించి మొత్తం డాక్యుమెంట్లను మృతుల కుటుంబీకులు కంచిలి విద్యుత్ శాఖ ఏఈకి మూడు నెలల క్రితమే అప్పగించినప్పటికీ దీనిపై లబ్ధిదారులకు ఎటువంటి ప్రయోజనాలు ఇవ్వకపోవడం పట్ల శ్యాం ప్రసాద్ రెడ్డి సీఎండీ దృష్టికి తీసుకువెళ్లారు. అయితే సదర్ ఫైల్ ఎంతవరకు తమ కార్యాలయానికి చేరలేదని సిఎండి తెలిపినట్లు శ్యాంప్రసాద్ రెడ్డి విలేకరులకు తెలిపారు. ఫైల్ త్వరగా రాబట్టుకొని బాధ్యత కుటుంబాలకు వీలైనంత త్వరగా ప్రయోజనాలు అందిస్తామని సీఎండి హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## ఎమ్మెస్‌పల్లిలో ముమ్మరంగా కోటి సంతకాలు



**సోంపేట, డిసెంబరు 8(వార్త):** కంచిలి మండలం ఎమ్మెస్ పల్లి గ్రామంలో సోమవారం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు నిరసనగా ఎంపీపీ పైల దేవదాస్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ కొనపల సురేష్ నేతృత్వంలో ముమ్మరంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరై కాలేజీల ప్రైవేటీకరణ విరుద్ధమని పేద మధ్య తరగతి వర్గాలకు తీరని అన్యాయమని భావిస్తూ సంతకాలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ తో పాటు సర్పంచ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అన్ని విషయాల్లోనూ అడ్డగోలుగా వ్యవహరిస్తుందని విమర్శించారు. రాష్ట్రానికి చెందిన ప్రతిభ సాధించిన మెడికల్ విద్యార్థుల కు తీరని అన్యాయం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం వైసీపీపై కక్షతో పేద వర్గాలకు ప్రయోజనం చేకూర్చే మెడికల్ కాలేజీ లను కార్పొరేట్లకు ధారాధత్వం చేస్తూ ప్రజలకు తీరని మోసం చేస్తుందని ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా 400 సంతకాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బుడ్డపు విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

## నిరుపయోగంగా బాబ్కార్ట్ మిషన్

### -పల్లి వీధి చర్చ్ పక్కన పడవేసిన వైనం



**పలాస, డిసెంబరు 8(వార్త):** పలాస- కాశీబుగ్గ పురపాలక సంఘం శానిటేషన్ విభాగంలో ఉన్న ఒక్కగానొక్క బాబ్కార్ట్ మిషన్ను రన్నింగ్ కండిషన్లో ఉన్నప్పటికీ కూడా కొత్తగా వచ్చిన ప్రస్తుత కమిషనర్ ఇ.శ్రీనువాసులు వినియోగించటంలో విఫలం అవుతున్నారనే విమర్శలు వెల్లువత్తుతున్నాయి. ఇప్పటికే పురపాలక సంఘంలో ప్రస్తుత శానిటేషన్ పరిస్థితి అధ్వానంగా ఉండటమే కాకుండా, మురికి కాలువలన్నీ ఎక్కడికక్కడ నిండు కుండల్లా ఉండి, దుర్గంధాన్ని వెదజల్లుతూ, ప్రజారోగ్యానికి ప్రమాదకరంగా ఉన్నందున తక్షణమే బాబ్కార్డ్ మిషన్ను వాడుకలోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు.చెత్తా డంపింగ్ యార్డుల నుంచి వ్యాపించే దుర్గంధం ప్రజారోగ్యానికి తీవ్ర ప్రమాదకరం, ఇది శ్వాసకోశ సమస్యలు, జ్వరాలు, దగ్గు, జలుబు, డెంగ్యూ, కలెరా, టైఫాయిడ్ వంటి వ్యాధులకు దారితీస్తుందని ప్రజల ఆందోళన చెందుతున్నారు.

# ప్లాస్టిక్ గోదాంలపై మెరుపు దాడులు

### - భారీగా నిషేధిత ప్లాస్టిక్ కవర్ల పట్టివేత

### -ప్లాస్టిక్‌తో ఉన్న వ్యాన్ సీజ్

**పలాస, డిసెంబరు 8(వార్త):** నిషేధిత ప్లాస్టిక్ గోదాంలపై ఇతర ప్రాంతాల నుంచి ప్రాంతాల నుంచి వచ్చే ప్లాస్టిక్ తో నిండిన వ్యాను సోమవారం రాత్రి మున్సిపాలిటీ అధికారులు సీజ్ చేశారు. వ్యాపారి భారీ స్థాయిలో ఇతర ప్రాంతాల నుంచి తీసుకొస్తున్న సమయంలో మున్సిపల్ అధికారులు గోదాములపై దాడులు నిర్వహించి సురేష్, మార్వాడి వ్యాపారుల నుంచి భారీ స్థాయిలో మున్సిపాలిటీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.ప్లాస్టిక్ గోదాంలపై మెరుపు దాడులు జరిగి, భారీ నిషేధిత ప్లాస్టిక్ కవర్లు పట్టుకున్నట్టు ఇటీవల వార్తలు వచ్చాయి. ఈ గోదాంలలో నిషేధిత ప్లాస్టిక్‌లు నిల్వ ఉంచబడి, మెరుపు దాడులతో కాలిపోయి, పర్యావరణానికి మరింత హాని కలిగించేందుకు అవకాశం ఉండడంతో మున్సిపాలిటీ అధికారులు పట్టుకున్నారు. మున్సిపాలిటీకి చెందిన అధికారులు ఈ గోదాంల నుంచి టన్నుల మొత్తంలో 50 మైక్రాన్ల మందం లేని ప్లాస్టిక్ కవర్లు స్వాధీనం చేసుకుని, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పలాస కమిషనర్ ఐ శ్రీనివాసులు తెలిపారు. ఈ దాడుల్లో మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాస్థాయిలో యునివర్సియల్ విద్యార్థుల ప్రతిభ




**మెళియాపుట్టి, డిసెంబరు 8(వార్త):** విద్యార్థులకు విద్యాబోధనతో పాటు రామాయణ, మహాభారత, ఇతిహాస గ్రంధాలతోపాటు ఆటపాటల్లో సైతం వారికి శిక్షణ ఇచ్చి ప్రతిభావంతులుగా తీర్చిదిద్దే క్రమంలో చాపర లోనున్న యూనివర్సల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారని ఇటీవల కాలంలో కళింగపట్నంలో నిర్వహించిన పోటీ పరీక్షల్లో ఐదు పథకాలను (బహుమతులను) సాధించారని ఆ స్కూల్ కరెస్పాండెంట్ కలమట చంద్రశేఖర్ సోమవారం తెలిపారు. వేదం ఇంటర్నేషనల్ ఏఐ అకాడమీ వారు శ్రీబుద్ధ స్కూల్, కళింగపట్నంలో నిర్వహించిన జిల్లా స్థాయి స్పెల్లింగ్ బీ కాంపిటీషన్స్ లో 17 పాఠశాలలో నుండి సుమారు 720 మంది విద్యార్థులు హాజరయ్యారని తెలియజేస్తునే, గ్రేడ్-7 విభాగంలో రాయల హర్షవర్ధన్ కు ప్రథమ బహుమతిని, గ్రేడ్-5 విభాగంలో సలాన వాసుదేవ్ కు ద్వితీయ బహుమతి, గ్రేడ్-6 విభాగంలో మూగి మోక్షిత్ కు తృతీయ బహుమతి, లభించడంతోపాటు ఈ పోటీలలో తమ యూనివర్సల్ స్కూల్ విద్యార్థులు పోలాకి జ్ఞానశ్రీ, కరుమోజు సోనాలి కన్సోలేషన్ బహుమతులు సైతం సాధించారని చంద్రశేఖర్ తెలియజేస్తూనే బహుమతులు సాధించిన విద్యార్థులను, సిబ్బందిని అభినందిస్తూనే వారు బహుమతులు సాధించే దశగా కృషి చేసిన ఉపాధ్యాయులు భవిష్యత్తు కాలంలో ఇంకా ఎక్కువ విద్యార్థులు పోటీ పరీక్షల్లో పాల్గొని ప్రతిభ సాధించేలా కృషి చేయాలని సూచించారు. ఆయనతో పాటు ఉపాధ్యాయ సిబ్బంది ఉషారాణి, మురళి మోహన్ పాత్రో, దేవి పద్మావతి, సుదాన్స్, శివ, రాజకుమారి, శ్రావణి, స్వాతి, కల్పన ఉపాధ్యాయులు తదితరులున్నారు.

## కార్గో ఎయిర్‌పోర్ట్‌కి భూములిచ్చే ప్రసక్తే లేదు



**మందస, డిసెంబరు 8(వార్త):** కార్గో ఎయిర్ పోర్ట్ కి నిర్మాణానికి భూములు ఇచ్చే ప్రసక్తే లేదని, కార్గో ఎయిర్ పోర్ట్ వ్యతిరేక కమిటీ నాయకులు అన్నారు. వంకులూరు గ్రామంలోని కమ్యూనిటీ భవనంలో కార్గో ఎయిర్ పోర్ట్ వ్యతిరేక పోరాట కమిటీ ప్రధాన కార్యదర్శి జోగి అప్పారావు ఏర్పాటు చేసిన సమావేశంలో కార్గో ఎయిర్ పోర్ట్ వ్యతిరేక కమిటీ అధ్యక్షుడు కొమర వాసు మాట్లాడుతూ వజ్రపుకొత్తూరు ఎంఆర్ఓ కార్యాలయంలో ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వరరావు, పలాస ఆర్డీఓ జి.వెంకటేష్ ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో మాట్లాడిన మాటలని కార్గో ఎయిర్ పోర్ట్ బాధిత రైతులు తరుపున తీవ్రంగా మేము ఖండిస్తున్నామన్నారు. పచ్చని ఉద్దానం పల్లెల్లో గత 14నెలలుగా కార్గో ఎయిర్ పోర్టు వద్దని, మా పచ్చని పంట భూములని ప్రభుత్వంకి ఇచ్చేది లేదని.. పోరాటం చేస్తున్నా సరే రైతుల యొక్క ఆవేదనను అర్థం చేసుకోకుండా రైతులను రెచ్చగొట్టడం సరి కాదన్నారు. అధికారులుగా ఉన్న జిల్లా కలెక్టర్, పలాస ఆర్డీఓ, మందస ఎంఆర్ఓ, వజ్రపుకొత్తూరు ఎంఆర్ఓ, స్థానిక సచివాలయం సిబ్బంది, వీఆర్ఓలకు బాధితులు తరుపున రైతులతో నేరుగా కలసి కార్గో ఎయిర్ పోర్ట్ నిర్మాణం మాకొద్దని, ఒక్క సెంట్ భూమి కూడా ఇచ్చేది లేదని వినతిపత్రం ద్వారా మీకు సమర్పించామని, వాస్తవాన్ని మర్చిపోతే ఎలా అని ప్రశ్నించారు. భూములు ఇవ్వమని బాధిత రైతులు పోరాటం చేస్తుంటే అధికారులుగా ఉన్న మీరు మార్కెట్ కన్నా రెట్టింపు ధరలు ఇస్తామనడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

పలాస ఆర్డీఓ జి.వెంకటేష, మండల రెవిన్యూ అధికారులు, ఇప్పటికే బాధిత గ్రామాల్లో పర్యటించిన గ్రామ సభల్లో రైతులు ముక్తకంఠంతో మేము భూములు ఇవ్వడం లేదని చెప్పారన్నారు. ఈ విషయాన్ని ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ గా ఉన్న సమావేశం ద్వారా మరోసారి గుర్తు చేస్తున్నామన్నారు. దయచేసి ప్రభుత్వం నుంచి ప్యాకేజి లు కానీ డబ్బులు కానీ ఉద్యోగాలు మాకు అవసరం లేదని స్పష్టం చేస్తున్నామని, మాకు మా స్థిరాస్తి భూములు కన్నా మరేదీ ఎక్కువ కాదన్నారు. మా ప్రాంతంకి అభివృద్ధి చెయ్యాలనుకుంటే మేము పండిస్తున్న పంటలకు సరైన గిట్టుబాటు కల్పించి, కొబ్బరి, జీడి, పనస, మునగ, మామిడి పంటలకు సంబంధించిన ఫ్యాక్టరీలను ఏర్పాటు చేయాలని కోరారు. సమావేశంలో లండ రామస్వామి, గుంటు రామారావు, గుంటు లోకనాథం, గుంటు జోగారావు, లండ చక్రపాణి, గుంటు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## జెండర్ ఆధారిత వివక్షకు వ్యతిరేకంగా క్రియాశీల అవగాహన




**మందస, డిసెంబరు 8(వార్త):** మందస మండల పరిధిలో గ్రామ గ్రామాన మహిళా సంఘాలతో సమావేశాలు జరిపించి అవగాహన కల్పిస్తూ, జెండర్ ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు వెలుగు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. జాతీయ స్థాయిలో నేషనల్ రూరల్ లైవ్ లీవుడ్ మిషన్, రాష్ట్రస్థాయిలో సెర్ఫ్ సూచనల మేరకు వికసిత గ్రామీణ భారత్ దిశగా మహిళా సమ్మిళిత సామాజిక అభివృద్ధి, ఆర్థిక సాధికారతకు ముందడుగు వేస్తూ, గ్రామాలలో మహిళా స్వయం శక్తి సంఘాలకు జెండర్ ఆధారిత వివక్షకు వ్యతిరేకంగా క్రియాశీల అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. దీనిలో భాగంగా మందస మండల పరిధిలోగల బాలిగాం పంచాయతీ వీరభద్ర, అంబుగాం పంచాయితీ బొడ్లూరు, నారాయణపురం తదితర గ్రామాలలో జండర్ ర్యాలీ చేపట్టి అవగాహన కల్పించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మినిస్ట్రీ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్, రాష్ట్ర గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్న హ్యూమన్ డెవలప్మెంట్ యాక్టివిటీస్ లో భాగంగా మహిళా సంఘాల సభ్యులు పూర్తి అవగాహనతో హింసకు తావులేని కుటుంబాలు, జండర్ ఈక్విటీ సమాజం దిశగా పయనించాలని కోరారు. కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య ప్రతినిధులు, క్లస్టర్ కోఆర్డినేటర్లు మంగమ్మ, మీనాక్షి, ముఖలింగం, వీఓఏలు మోహిని, చంద్రావతి, మహాలక్ష్మి, లోలాక్షి, గ్రామ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి రహిత పాలన లక్ష్యంగా జనసేన

### -నరసన్నపేటలో కమిటీల నియామకానికి శ్రీకారం

**నరసన్నపేట, డిసెంబరు 8(వార్త):** నరసన్నపేట నియోజకవర్గంలో జనసేన పార్టీ క్రియాశీలక కమిటీల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. గ్రామస్థాయి నుంచి పార్లమెంటరీ స్థాయి వరకు కమిటీల నియామక ప్రక్రియను ప్రారంభించినట్లు జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బలగ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ ప్రక్రియలో వీర మహిళలు, జనసైనికులు క్రియాశీలక సభ్యత్వంలో పాల్గొనే అవకాశాన్ని పార్టీ కల్పించిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అవినీతి లేని పాలన సాధించడమే జనసేన పార్టీ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరు ముందుకు రావాలని, పార్టీ అధినేత పవన్ కల్యాణ్ సూచిస్తున్న పారదర్శకత, నిజాయితీ, సేవ అనే మార్గమే జనసేన బలమని అన్నారు. రాబోయే పంచాయతీ ఎన్నికల్లో జనసైనికులు ప్రజల మధ్యకు వెళ్లి గ్రామాల అభివృద్ధికి సేవ చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల్లో పోటీ చేయడం పదవుల కోసం కాకుండా ప్రజల హక్కుల కోసం పోరాడే అవకాశమని పేర్కొన్నారు. అవినీతి రహిత పాలన, గ్రామాభివృద్ధి లక్ష్యంగా జనసేన ఆలోచనలు ప్రతి ఇంటికి చేరవేయాల్సిన బాధ్యత కార్యకర్తలదేనని తెలిపారు. గ్రామ స్థాయిలోనే నిజమైన నాయకత్వం మొదలవుతుందని, అంకితభావంతో పనిచేసే నాయకులే గ్రామం, మండలం, నియోజకవర్గాన్ని మార్చగలరని ప్రవీణ్ కుమార్ అభిప్రాయపడ్డారు. త్వరలో పంచాయతీ నుంచి నియోజకవర్గ స్థాయి వరకు కమిటీల ఏర్పాటుపై విస్తృత చర్చ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. నిజాయితీగా పనిచేసే ప్రతి జనసైనికుడికి బాధ్యతలు అప్పగించే దిశగా పార్టీ ముందుకు సాగుతుందని అన్నారు. "సేవే ధర్మం %-% ప్రజల కోసం" అనే నినాదంతో అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని ఆయన జనసైనికులకు పిలుపునిచ్చారు.



## విద్యార్థులకు విద్యా-వైజ్ఞానిక విహారయాత్ర



**జలుమూరు, డిసెంబరు 8(వార్త):** జలుమూరు ఆదర్శ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా విద్యా-వైజ్ఞానిక విహారయాత్రను ఏర్పాటు చేసినట్లు పాఠశాల ఉపాధ్యాయుడు మెండ రామారావు తెలిపారు. సోమవారం స్థానిక పాఠశాల విద్యార్థులను ఆంధ్ర-ఒరిస్సా రాష్ట్రాల సరిహద్దులో ఉన్న ప్రసిద్ధ గండహతి జలపాతాలను సందర్శింపజేశామని ఆయన పేర్కొన్నారు. ఈ విహారయాత్ర సందర్భంగా విద్యార్థులను పలు చారిత్రక ప్రదేశాలకు కూడా తీసుకువెళ్లి, అక్కడి విశేషాలు, చరిత్రాత్మక ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. పాఠ్యాంశాలతో పాటు ప్రాయోగిక జ్ఞానం అందించడం, ప్రకృతి సౌందర్యం, చారిత్రక వారసత్వంపై విద్యార్థుల్లో ఆసక్తి పెంపొందించడం ఈ యాత్ర ప్రధాన ఉద్దేశమని ఆయన వివరించారు. విద్యా విహారయాత్ర ద్వారా విద్యార్థులు ఆనందోత్సాహాలతో నేర్చుకునే అవకాశమొచ్చిందని, ఇటువంటి కార్యక్రమాలు వారి వ్యక్తిత్వ వికాసానికి ఎంతగానో దోహదపడతాయని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు.

## పాఠశాల పనితీరుపై ఎంఈఓ సంతృప్తి



**ఎల్ఎన్ పేట, డిసెంబరు 8(వార్త):** లక్ష్మీ నర్సు పేట గ్రామంలో గల మోడల్ ప్రాథమిక పాఠశాల ను మండల విద్యాశాఖ అధికారి కె.చంద్రమౌళి 2 మధ్యాహ్నం భోజనం,పాఠశాల పనితీరు ను పరిశీలించి సంతృప్తి ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు సరైన విద్యను అందించి మెనూ ప్రకారం మధ్యాహ్నం భోజనం సక్రమంగా నిర్వహించాలన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.రమాదేవి,దివ్యాంగ ఉద్యోగ సంఘం రాష్ట్ర నాయకుడు, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, సామాజిక వేత్త లయన్.డా.ఎం.కె.మిశ్రో,సి.ఆర్.పి. ఎస్.అచ్యుతరావు, ఉపాధ్యాయులు ఎన్.రామారావు,పి.లక్ష్మణరావు,టి.ఉపేంద్ర తదితరులు లు పాల్గొన్నారు.

## కాశీబుగ్గ నూతన సీఐకు అభినందనలు

**పలాస, డిసెంబరు8(వార్త):** కాశీబుగ్గ నూతన సీఐ వై.రామకృష్ణకి అభినందనలు తెలియజేశారు. సోమవారం ఆత్మీయ కలయిక కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ పలాస మండల అధ్యక్షులు కుత్తుమ్ లక్ష్మణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి దువ్వాడ సంతోష్‌రామ్‌నాయుడు, పలాస పిఎసిఎస్ అధ్యక్షులు వంకల కూర్మారావు,పలాస పిఎసి ఎస్ డైరెక్టర్ రఘుపాత్రుని సుధాకర్, రెంటికోట మాజీ ఎంపీటీసీ సభ్యులు మోహన రావు, తెలుగు యువత అధ్యక్షులు కిక్కర ఢిల్లీరావు, కొర్రాయి మంత్ర, బమ్మిడి ఆనంద్ అభినందనలు తెలిపారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## మద్యం సేవించి వాహనం నడిపితే రూ.10,000 జరిమానా


**పలాస, డిసెంబరు 8(వార్త):** మద్యం సేవించి వాహనం నడిపితే పదివేలు రూపాయలుజరిమానా విధించినట్లు కాశీబుగ్గ ఎస్సై ఆర్ నరసింహమూర్తి వెల్లడించారు. కాశీబుగ్గ పోలీసు వారు పలాస మండలం, పలాస- కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడిపే వారు, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై పెట్టిన కేసులలో సోమవారం పలాస కోర్టు వారు మద్యం సేవించి వాహనాలను నడిపే 16 మందికి ఒక్కొక్కరికి 10000 చొప్పున మొత్తం ఒక లక్ష అరవై వేలు రూపాయలు, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన 12 మందికి ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు చొప్పున మొత్తం 12000 రూపాయలు జరిమానా విధించినారని ఎస్సై తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనం నడపడం తీవ్ర నేరం, ఇది ప్రమాదాలు, మరణాలు, చట్టపరమ చర్యలకు దారితీస్తుందని, ప్రమాదాలు, ప్రమాదాలుమద్యం ప్రభావంలో వాహనం నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతాయని చెప్పారు. ఇది డ్రైవర్‌తో పాటు ఇతరుల జీవితాలను కూడా ప్రమాదంలో పడేస్తుందాని వెల్లడించారు.

# అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

**-చోడవరం వద్ద ఘటన**

**- దర్యాప్తు చేపట్టిన పోలీసులు**





**నరసన్నపేట, డిసెంబరు 8(వార్త):** నరసన్నపేట మండలం చోడవరం గ్రామ సమీపంలో అనుమానాస్పద పరిస్థితుల్లో ఓ యువకుడు మృతి చెందడం స్థానికంగా కలకలం రేపింది.

కోటబొమ్మాళి మండలం తాటిపర్తి గ్రామానికి చెందిన మన్నెల సాయికుమార్ (20) గొర్రెల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఆదివారం వ్యాపార నిమిత్తం చోడవరం గ్రామానికి వచ్చినట్లు తెలిసింది. గ్రామ సమీపంలోని పంటకాలు లో యువకుడి మృతదేహం పై ద్విచక్ర వాహనం పడిన స్థితిలో కనిపించడంతో ఇది ప్రమాదం వల్ల జరిగిందా, లేక మరేదైనా కారణం ఉండవచ్చా అనే అనుమానాలను గ్రామస్థులు వ్యక్తం చేస్తున్నారు.

సోమవారం నరసన్నపేట మండలం చోడవరం వద్ద వంశధార కాలువ నుంచి మృతదేహాన్ని పోలీసులు వెలికితీశారు. అనంతరం శవ పరీక్ష నిమిత్తం నరసన్నపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న సీఐ శ్రీనివాసరావు ఘటన స్థలానికి చేరుకుని వివరాలను ఆరా తీశారు.

పోలాకి ఎస్ఐ రంజిత్ ఆధ్వర్యంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. యువకుడి మృతి వెనుక ఉన్న నిజమైన కారణాలు శవ పరీక్ష నివేదిక అనంతరం వెల్లడయ్యే అవకాశముందని పోలీసులు తెలిపారు.

## 100 రోజుల విద్యా ప్రణాళిక అమలు



**జలుమూరు, డిసెంబరు 8(వార్త):** చల్లవానిపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల విద్యాభ్యాసాన్ని మరింత బలోపేతం చేయడానికి రూపొందించిన 100 రోజుల విద్యా ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేస్తున్నారు. ఈ ప్రణాళికలో భాగంగా ఆదివారం కూడా ప్రత్యేక తరగతులు నిర్వహించగా, వాటిని మండల విద్యాశాఖ అధికారి బమ్మిడి మాధవరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన తరగతుల్లో పాల్గొని విద్యార్థులకు పలు ప్రశ్నలు అడిగి వారి అవగాహన స్థాయిని పరిశీలించారు. విద్యార్థులు ఇచ్చిన సమాధానాలపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, ఇలాంటి నిరంతర శిక్షణే మెరుగైన ఫలితాలకు దోహదపడుతుందని తెలిపారు. విద్యార్థులపై అదనపు భారం లేకుండా చదువు కొనసాగేందుకు ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆదివారం కూడా మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రత్యేక తరగతుల ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరిగి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించే అవకాశం ఉందని అధికారుల అభిప్రాయం.

## ఎంపీపీ డాక్టర్ దాసు పరామర్శ



**సోంపేట, డిసెంబరు 8 (వార్త):** సోంపేట ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు జింకభద్ర గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన తామాడ షణ్ముఖరావు కుటుంబాన్ని సోమవారం పరామర్శించారు. బాధిత కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆ కుటుంబానికి భగవంతుడు ధైర్యం శక్తిని ప్రసాదించాలని కోరారు. డాక్టర్ దాస్ తో పాటు సర్పంచ్ తామాడ పద్మావతి శేఖర్, ఉప సర్పంచ్ సాహుకారి జానీ, పోకల బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## పలాస జిల్లా సాధన సమితి కన్వీనర్‌గా బాబా



**పలాస, డిసెంబరు 8(వార్త):** పలాస జిల్లా సాధన సమితి కన్వీనర్‌గా ప్రముఖ సామాజికవేత్త, న్యాయవాది దువ్వాడ శ్రీధర్ (బాబా)నుఏకగ్రీవంగా రౌండ్ టేబుల్ సమావేశంలో సోమవారం రాత్రి ఎన్నుకున్నారు. జిల్లా సాధనకై సమయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ జిల్లా ఏర్పాటు చేస్తామని గతంలో చెప్పిన నాయకులు అనంతరం మాట మార్చారని వాపోయారు. రాజకీయాలకు అతీతంగా సమావేశం ఏర్పాటు చేసి జిల్లా సాధనకై కృషి చేస్తున్నామని చెప్పారు. గతంలో పలాసను జిల్లా చేస్తామని వాగ్దానం చేసినప్పటికీ ఇప్పుడు పాలకులు మాట మార్చారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం పలాసను కొత్త జిల్లాగా ఏర్పాటు చేస్తామని ప్రచారం చేసినప్పటికీ, మంత్రుల ఉపసంఘం నిర్ణయాల్లో దీన్ని చేర్చలేదు. పలాస, ఇచ్ఛాపురం, పాతపట్నం, టెక్కలి నియోజకవర్గాలను కలిపి జిల్లా ఏర్పాటు ప్రతిపాదనలు ఉన్నాయని పలాస జిల్లా ఏర్పాటుకు కేవలం రెండు నియోజకవర్గాలు మాత్రమే ఉండటం వల్ల భావ్యం కాదని మంత్రుల కమిటీ నివేదిక సూచించిందని, వైసీపీ హయాంలో ఇది రెవెన్యూ డివిజన్‌గా మాత్రమే ప్రకటించబడింది. కానీ పూర్తి జిల్లాగా మారలేదని మండిపడ్డారు. ఇప్పటికీ ఈ ప్రాంతవాసులు, నేతలు డిమాండ్ చేస్తున్నారు, కానీ తాజా నిర్ణయాల్లో పలాస పేరు లేదు. ఆశలు రేపినా, కేవలం మూడు జిల్లాలకు (మార్కాపురం, మదనపల్లి, రంపచోడవరం) మాత్రమే ఆమోదం ఇచ్చారు. జిల్లా సాధనకై రాజకీయాలకు అతీతంగా పోరాటం చేసేందుకు సిద్ధపడాలని తీర్మానించారు. ఇచ్ఛాపురం నుంచి కోటబొమ్మాళి, పాతపట్నం నియోజకవర్గాన్ని మొత్తం కలుపుకొని పలాస జిల్లాగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు జీతేశ్వరరావు, ప్రముఖ రంగస్థలం నటుడు కుమార్ నాయక్, బిజెపి నాయకులు పాలవలస వైకుంఠరావు, లవ కుమార్, జర్నలిస్టులు మహారాణ, బందరు తిరుపతిరావు, న్యాయవాదులు బి కేర్ పట్నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ గెలుపు కోసం అన్ని విభాగాలు కృషి చేయాలి

**- మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు**



**శ్రీకాకుళం అర్బన్, డిసెంబరు 8(వార్త):** శ్రీకాకుళం నియోజక వర్గ వైఎస్సార్సీపీ అనుబంధ విభాగాలని నియమిస్తూ, పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ప్రకటన విడుదల చేసిన విషయం విదితమే. ఇందులో భాగముగా శ్రీకాకుళం నగర బీసీ సెల్ కమిటీ అధ్యక్షుడిగా గద్ది.బోయిన కృష్ణయాదవ్, ఉపాధ్యక్షులుగా చీపురు శ్రీకాంత్, సూరాడ కన్నబాబు, ప్రధాన కార్యదర్శి రౌతు సూర్యనారాయణ, గానుగుల.అప్పలచారి, గుంట జ్యోతిశ్రీ, కార్యదర్శులుగా దాసరి రాము, కొరుపూరు.గజపతిరావు, వానపల్లి రమేష్, రావుపల్లి సురేంద్ర, అంధవరపు రమేష్, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా కనపల. తేజ, హనుమంతు హేమ సుందరరావు, ఎం.ఎస్.రమేష్, కొయ్యాన సూరి బాబు, వాన.మహేష్, అలపాన అప్పాజిరెడ్డి, మెట్ట.రమణ నియమితులయ్యారు. ఈ సందర్భంగా పట్టణ బీసీ సంఘం ప్రతినిధులు మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావును మర్యాదపూర్వకంగా కలుసుకొని పార్టీ తమపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పజెప్పినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ధర్మాన స్పందిస్తూ నగర బీసీ సెల్ విభాగం ప్రతినిధులందరికీ శుభాకాంక్షలని, పార్టీ గెలుపు కోసం మరింత కృషి చేయాలని, యువతను పార్టీలో ఆహ్వానిస్తూ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం నగర బీసీ సెల్ కమిటీ నూతన బృందం, వైసిపి అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గరుడఖండిలో నేత్ర వైద్య శిబిరాన్ని ప్రారంభించిన వజ్జ



**పలాస, డిసెంబరు 8(వార్త):** సర్వేంద్రియాణాం నయనం ప్రధానమాని ఏపీటీపీసీ చైర్మన్ వజ్జ బాబురావు అన్నారు. నిపలాస మండలం గరుడఖండిలో సోమవారం విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ వారి సౌజన్యంతో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్ల సంరక్షణకు గ్లకోమా వంటి వ్యాధుల పట్ల జాగ్రత్త అవసరం, ఎందుకంటే ఇవి క్రమంగా చూపును కోల్పోయేలా చేస్తాయని, నేత్రదానం మహాదానం అని పిలుపునిచ్చి, చూపు లేని వారికి సహాయం చేయాలని, ఈ సామెత ద్వారా ప్రచారం జరుగుతుందాని అన్నారు. ప్రాథమిక పరీక్షలు జరిపి అవసరమైన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్ చేస్తారని వైద్యులు వెల్లడించారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నేత్ర పరీక్షల్లో రోగులకు డాక్టర్ అరుణ కుమారి ఈ వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రావణి, తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ ప్రధానకార్యదర్శి పీరుకట్ల విఠల్ రావు, బీసీ సెల్ అధ్యక్షుడు యవ్వారి మోహనరావు మాస్టర్, పలాస మున్సిపాలిటీ 31 వ వార్డు ఇంచార్జి కొరికాన శంకర్ రావు, స్థానిక సర్పంచ్,ఈ కార్యక్రమంలో గరుడఖండి మాజీ సర్పంచ్ శాసుమాన రామారావు, తెలుగుదేశం నాయకులు శాసుమాన చంద్రమౌళి, శాసుమన సంతోష్, నాని,ఇచ్ఛాపురం సీతారాం, శాసుమాన హేమచౌదరి, ఏదల్ల నాయకరావు, సత్యవతి, బుర్లా కృష్ణంరాజు,పాపారావు, కుర్మారావు, సామంతు సూర్యనారాయణ, సామంతు కేశవరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పాఠశాలకు రూ.10వేల విరాళం ఇచ్చిన శ్రీనివాస్



**కొత్తూరు, డిసెంబరు 8 (వార్త):** విద్యాభివృద్ధి, సమాజ సంక్షేమం పట్ల ఆసక్తి ఉన్నవారు స్ఫూర్తిదాయకంగా ముందుకు రావడం అభినందనీయం. ఈ కోవలో భాగంగా, స్థానిక మెట్టూరు బిట్%-%2 ప్రాథమిక ఉన్నత పాఠశాల అభివృద్ధి కార్యక్రమాల కోసం దాత బూరెల శ్రీనివాసరావు రూ.10,000 విరాళంగా అందజేశారు.ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా పాఠశాల అభివృద్ధికి తన చేయూత అందజేసిన ఆయన, ఉపాధ్యాయుల కృషి వల్ల విద్యార్థులకు మెరుగైన విద్య లభిస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ, “తండ్రి ఆశీస్సులతో సమాజానికి ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగిస్తాను” అని తెలిపారు.పాఠశాల అభివృద్ధి పనులు, విద్యార్థుల భవిష్యత్తు బలోపేతం దిశగా తాను ఎల్లప్పుడూ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. బూరెల శ్రీనివాసరావు చూపిన ఈ సేవాభావాన్ని పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు హృదయపూర్వకంగా అభినందించారు.

## మందస భూ రికార్డుల్లో సోంపేట సర్వే నంబర్

**-అధికారుల అలసత్వంపై గ్రీవెన్స్‌లో ఫిర్యాదు**



**సోంపేట, డిసెంబర్ 8 (వార్త):** సోంపేట మండలం పొత్తంగి గ్రామంలో వింత పరిస్థితి చోటు చేసుకుందని ఇక్కడ భూభాగంపై పక్క మండలమైన మందస అధికారులు ఆధిపత్యం చలా ఇస్తూ అక్రమంగా అన్ని వ్యవహారాలు సాగిస్తున్నారని జాతీయ బీసీ సంఘం ప్రతినిధులు ఎస్ గుణ ప్రసాద్,ఎల్ గోవిందరాజులు, సాలిన నరసింహులు సోంపేటలో సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమంలో తహసిల్దార్ అప్పల స్వామికి ఫిర్యాదు చేశారు. పొత్తంగి గ్రామం సర్వేనెంబర్ అన్ని రికార్డులలోనూ 443 గా చూపిస్తున్న ప్పటికీ ఇక్కడి నివసిస్తున్న ప్రజలకు సంబంధించిన అధికారిక వ్యవహారాలన్నీ మందస మండలం రెవెన్యూ పంచాయతీరాజ్ అధికారులు 442 సర్వే నెంబర్ను తప్పుగా చూపిస్తూ రాజ్యాంగాన్ని దిక్కరిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇది తీవ్రమైన నేర మని ఈ విషయంలో పరిధులు దాటి వ్యవహారాలు సాగిస్తున్న మందస మండలం అధి కారుల తీరు హాస్యాస్పదంగా ఉందని పేర్కొన్నారు. దీనిపై సోంపేట మండలం అధికా రులు చూసి చూడనట్లు పట్టించుకోక పోవడం దారుణమని అన్నారు. ఎంతోకాలంగా ఈ వ్యవహారంపై ఫిర్యాదులు చేస్తున్న ఏ ఒక్క అధికారి కూడా బాధ్యతగా వ్యవహ రించకుండా సర్వే నెంబర్ల విషయంలో సరైన చర్యలు తీసుకోకుండా పొత్తంగి ప్రజలతో నాటకాలు ఆడటం ఎంత మాత్రం సహించలేనిదని అన్నారు. కొద్ది రోజుల్లో పరిస్థితుల్లో మార్పు రాకపోతే రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్న సదరు అధికారులపై చట్టరీత్యా న్యాయ పోరాటం చేస్తామని హెచ్చరించారు.

## సామాజిక ఆరోగ్య కేంద్రానికి వీల్ చైర్ల వితరణ

**కొత్తూరు, డిసెంబరు 8(వార్త):** శ్రీ సత్యసాయి సేవా సమితి, కొత్తూరు విభాగం వారు తమ సేవా గుణాన్ని చాటుకుంటూ స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రానికి రెండు వీల్ చైర్లను రోగుల సౌకర్యార్థం అందించడం జరిగింది. ఈ కార్యక్రమం ఆసుపత్రి ప్రాంగణంలో ఘనంగా జరిగింది. ఆసుపత్రి తరపున డా. హేమంత్ , డా. లక్ష్మీప్రసన్న , మరియు హెడ్‌నర్స్ తులసి తమ సిబ్బంది సమక్షంలో వీల్ చైర్లను స్వీకరించారు. ఈ సందర్భంగా, శ్రీ సత్యసాయి సేవా సమితి సభ్యులు లోతుగడ్డ భగవంనాయుడు , టంకాల విశ్వేశ్వరరావు, కోరాడ వెంకటరమణ మాట్లాడుతూ, సమితి ఎల్లప్పుడూ సమాజ సేవలో ముందుంటుందని, రోగులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక రెడ్‌క్రాస్ సభ్యులు పొగిరి రవి, ఐసీటీసీ విభాగం నుంచి సి.హెచ్. భాస్కరరావు, ఆప్తాల్మిక్ ఆఫీసర్ ఇప్పిలి జానకి రామయ్య , సమితి భక్తులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. సత్యసాయి సేవా సమితి చేసిన ఈ మంచి పనికి ఆసుపత్రి సిబ్బంది , స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.



## ఎం.హెచ్.స్కూల్ విద్యార్థుల అ‘పూర్వ’ బంధం



**శ్రీకాకుళం, డిసెంబరు 8(వార్త):** కేవలం బాల్య మిత్రులుగా కాకుండా, కష్టసుఖాల్లో ఒకరికొకరు తోడుగా ఉంటూ, తోటి మిత్రుల కుటుంబాలకు అండగా నిలుస్తూ శ్రీకాకుళంలోని ఎం.హెచ్. స్కూల్ (1972-77 బ్యాచ్) పూర్వ విద్యార్థుల సంఘం ఆదర్శంగా నిలుస్తోంది. ఈ సంఘం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న మిత్రుల కుటుంబాలను ఆదుకోవడంలోనూ ముందుంటోంది. విద్యాసాగర్, పిల్లి శ్రీనివాసరావు తోటి మిత్రుల కుమార్తెల కేజీ నుంబీటెక్ వరకు విద్యా బాధ్యతలను స్వీకరించారు. కిడ్నీ ఆపరేషన్ చేయించుకున్న మిత్రుడి కుమారుడికి రూ. 2 లక్షల ఆర్థిక సాయం అందించారు. పక్షవాతంతో బాధపడుతున్న మరో మిత్రుడికి ట్రైసైకిల్, నెలవారీ మందులు అందిస్తున్నారు. వీటితో పాటు, అనారోగ్యం, ఆపరేషన్ ఖర్చుల కోసం పి. సత్యనారాయణకు రూ. 15,000, వారణాసి రామకృష్ణకు రూ. 30,000, మంచిలి కృష్ణ కుమార్‌కు రూ. 10,000, మాతృవియోగం పొందిన బూరూరు సుధాకర్‌కు కర్మకాండల నిమిత్తం రూ. 10,000 చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. వారి ఆత్మీయ ప్రస్థానం నేటి తరానికి స్నేహం, సేవా విలువలను చాటుతోంది. తాజాగా వారంతా ఆదివారం ఎచ్చెర్ల లోని శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలలో ఆత్మీయ కలయికలో ఒకరినొకరు అపూర్వకంగా కలుసుకున్నారు.

## కోదండరామునికి వైభవంగా ఉత్సవాలు



**సోంపేట, డిసెంబరు 8(వార్త):** సోంపేటలో వెలసిన ప్రసిద్ధ ఆలయం శ్రీ కోదండరాముని ఉత్సవాలను ఇకపై వైభవంగా భారీ స్థాయిలో నిర్వహించేందుకు ఆలయ కమిటీ నిర్ణయించింది. ఈ మేరకు సోమవారం ఆలయ ప్రాంగణంలో మాజీ మంత్రి గౌతు శ్యామసుందర శివాజీ, ఆలయ ఈవో బి రామారావు, కమిటీ చైర్మన్ బీన ఆనంద్, కమిటీ సభ్యులతో సుదీర్ఘంగా జరిగిన సమావేశంలో అనేక అంశాలపై చర్చలు జరిగాయి. దేవాలయ ప్రతిష్టను మరింతగా పెంచేందుకు భక్తులను మరింతగా ఆకట్టుకునేందుకు దేవస్థానంలో నిత్య కైంకర్యాలు, ఉత్సవాలను ఘనంగా జరపాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ నెలాకరున జరగనున్న వైకుంఠ ఏకాదశి, అనంతరం జరగనున్న శ్రీరామనవమి ఉత్సవాలను కన్నుల పండుగ అంగరంగ వైభవంగా జరపాలని నిర్ణయించారు. ఇందుకోసం ఇప్పటికే జరుగుతున్న ఆలయ అభివృద్ధి పనులను ఈ నెలాఖరుకల్లా పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. దేవాలయానికి రంగులు వేసే బాధ్యతను ఈవో రామారావుకు అప్పగించారు. అలాగే ఆలయంలో విద్యుత్ అలంకరణలను ట్రస్ట్ చైర్మన్ బి.ఆనంద్ కృషితో దాతల సహకారంతో చేపట్టేందుకు ఖరారు చేశారు. ఆలయంలో ప్రసాద వితరణ సాంస్కృతిక కార్యక్రమాలు తదితర కార్యక్రమాలను ఉత్సవాలలో ఎంతో ఘనంగా ఉండాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మద్దు కుమార్,పొందూరు రాజు, చిత్రాడ శేఖర్, కాంచన రాఘవ దాసు, బీన ఈశ్వరరావు, బెల్లాన శ్రీకాంత్, ఎం షణ్ముఖరావు, దేవ్ రాము, బి సుజాత తదితరులు పాల్గొన్నారు

## నిరుపయోగంగా కొత్తూరు కోపరేటివ్ సొసైటీ పరికరాలు



**కొత్తూరు, డిసెంబరు 8 (వార్త):** కొత్తూరు కోపరేటివ్ సొసైటీ యాజమాన్యం నిర్లక్ష్యంతో సభ్యుల సంక్షేమం కోసం సొసైటీ నిధులతో కొనుగోలు చేసిన ఆస్తులు చెత్తకుప్పలా మారిపోయాయి. గ్రామ రైతులు మరియు సభ్యులకు ఎంతగానో ఉపయోగకరంగా ఉండాల్సిన ట్రాక్టర్, పలు వ్యవసాయ పరికరాలు సంవత్సరాలుగా సంరక్షణ లేక పూర్తిగా పాడైపోయే స్థితికి చేరాయి. సొసైటీ కార్యాలయం సమీపంలోని ప్రాంగణాన్ని పరిశీలించినప్పుడు, అక్కడ కన్పించే దృశ్యం నిర్వహణలో ఉన్న దారుణ నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలిచింది. సొసైటీ నిధులతో కొన్న ట్రాక్టర్ అనేక సంవత్సరాలుగా వినియోగం లేకపోవడంతో తుప్పు పట్టి, చెత్త మధ్య వదిలేయబడి ఉంది. దానిపై కనీస రక్షణ చర్యలు చేపట్టలేదని తెలిసింది.తుప్పుపట్టిన నాగలి తదితర వ్యవసాయ పనిముట్లు బహిరంగ ప్రదేశంలో ఉంచడంతో వాతావరణ ప్రభావానికి గురై, పనికిరాని స్థితికి చేరాయి. సభ్యుల నిధులతో కొన్న ఈ పరికరాలను పునరుద్ధరించి రైతుల వినియోగానికి అందించాల్సిన బాధ్యతను యాజమాన్యం విస్మరించడం సభ్యులను తీవ్ర ఆగ్రహానికి గురి చేస్తోంది. “సొసైటీ ఆస్తులు ఇలా నిర్లక్ష్యంతో వృథా కావడం బాధాకరం. ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకుని సంఘ నిర్వహణను సమీక్షించి, పరికరాలను రిపేర్ చేసి రైతుల వినియోగానికి అందించాలి, అని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.సొసైటీ ఆస్తుల పరిరక్షణపై అధికారులు ఎప్పుడు స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకుంటారన్న ప్రశ్న ఇప్పుడు కొత్తూరులో చర్చనీయాంశంగా మారింది.



## నరసన్నపేట జూనియర్ కళాశాలకు రూ.50 వేల వాటర్ ప్లాంట్ వితరణ

**నరసన్నపేట, డిసెంబరు 8(వార్త):** నరసన్నపేటకు చెందిన ప్రముఖ వైద్యులు గౌరవ డాక్టర్ బలగ మురళి తను విద్యాభ్యాసం చేసిన నరసన్నపేట జూనియర్ కళాశాలపై మరోసారి తమ ఉదారతను చాటుకున్నారు. తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారంగా వాటర్ ప్లాంట్ ఏర్పాటు కోసం రూ.50,000 విరాళం సోమవారం కళాశాల ప్రిన్సి పాల్ పవన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ డాక్టర్ మురళికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, కాళింగ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఉప్పాడ పూర్ణారావు, కోశాధికారి సువ్వారి మురళీధరరావు, మొదలవలస రాము తదితరులు పాల్గొన్నారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## 10 నుంచి 21 వరకూ టెట్

**విజయనగరం, డిసెంబర్8(వార్త):** ఏపీ టీచర్స్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) ఈనెల 10వతేదీ నుంచి 21వతేదీ వరకు నిర్వహించనున్నామని, ఇందుకోసం పక్కాగా ఏర్పాట్లు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి మురళి ఆదేశించారు. ఈ పరీక్షలకు జిల్లాలో సుమారు 13,985 మంది ఉపాధ్యాయులు హాజరు కానున్నారని తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ భవనంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంపై నిర్వహించిన సమీక్షా సమావేశం అనంతరం ఏపీ టీచర్స్ ఎలి జిబిలిటీ టెస్ట్‌పై సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా డీఆర్వో మురళి మాట్లాడుతూ ఏపీ టీచర్స్ ఎలిజిబిలిటీ టెస్ట్ కోసం విజయనగరం జిల్లాలో ఐదు పరీక్షా కేంద్రాలను ఎంపికచేయడం జరిగిందన్నారు. ప్రతిరోజు రెండు సెషన్లలో టెట్ నిర్వహించడం జరుగుతుందని, సెషన్ వన్ ఉదయం 9:30 గంటల నుంచి 12 గంటల వరకు, సెషన్ 2 మధ్యాహ్నం రెండున్నర గంటల నుంచి 5 గంటల వరకు నిర్వహిస్తామన్నారు. పోలీస్, మెడికల్, ఇంజనీరింగ్, ఏపీ ఎస్పీడీసీఎల్, ఏపీఎస్ఆర్టీసీ, సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి అన్ని రకాల ఏర్పాట్లు చేపట్టాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఏర్పాటు చేయాలని, పోలీస్ బందోబస్తు నిర్వహించాలని, అభ్యర్థుల కోసం ఆర్టీసీ వారు సరిపడే బస్సులు ఏర్పాటు చేయాలని, కేంద్రాలలో మెడికల్ అండ్ హెల్త్ వారు ఫస్ట్ ఎయిడ్ కిట్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి అన్ని రకాల ఏర్పాట్లు చేపట్టి టెట్ పరీక్షలను విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆయా శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యార్థులకు ఇక 'ఉదయం పోషకాహారం'

**శ్రీకాకుళం, డిసెంబర్ 8(వార్త):** ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విద్యార్థుల ఉదయపు ఆకలిని తీర్చేందుకు అక్షయ పాత్ర ఫౌండేషన్ చేపట్టిన 'ఉదయం పోషకాహార కార్యక్రమం' అభినందనీయమని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ కొనియాడారు. సోమవారం కిష్టప్పపేట జిల్లా పరిషత్ హైస్కూల్ లో ఈ కార్యక్రమాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై లాంఛనంగా ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, చాలామంది పిల్లలు ఉదయం అల్పాహారం తినకుండా పాఠశాలకు వస్తున్నారని, వారి కోసం అక్షయ పాత్ర పౌష్టికాహారాన్ని అందించడం శుభపరిణామమని అన్నారు. అనంతరం స్వయంగా విద్యార్థులకు చిరుధాన్యాలతో చేసిన చిక్కీలు, వేరుశెనగలు, ప్రోటీన్ బార్ వంటి పోషకాహారాన్ని పంపిణీ చేశారు. శ్రీకాకుళం, గార మండలాల్లోని దాదాపు 14,000 మంది విద్యార్థులకు దీనివల్ల మేలు జరుగుతుందన్నారు. వారంలో మంగళ, గురు, శనివారాల్లో స్కూల్ అసెంబ్లీ తర్వాత ఈ ఆహారాన్ని అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాస రావు, ఎంఈఓలు నక్క రామకృష్ణ, మురళి కృష్ణ, హెచ్ఎం సాయి సంధ్య, సర్పంచ్ సత్యవతి, అక్షయపాత్ర రీజినల్ మేనేజర్ రామమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 1 నుంచి పరీక్ష పే చర్చా

**శ్రీకాకుళం, డిసెంబర్ 8(వార్త):** పరీక్ష పే చర్చా-2026 కార్యక్రమం వచ్చే ఏడాది జనవరి 1 నుంచి 11 వరకూ నిర్వహించనున్నామని వమరవల్లి జిల్లా విద్యా శిక్షణ సంస్థ ప్రధానాచార్యులు జి.గౌరి శంకర్ తెలిపారు. జిల్లాలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్స్, పాఠశాల, కళాశాలల్లో చదువుతున్న 6వ తరగతి నుండి 12వ తరగతి వరకు గల విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులు, విద్యార్థి తల్లిదండ్రులను https://innovateindia.my.gov.in వెబ్ సైట్ ద్వారా నమోదు చేయాలన్నారు. శ్రీకాకుళం జిల్లాకు నోడల్ అధికారిగా జిల్లా విద్యాశాఖ అధికారి ఎ.రవిబాబు, జిల్లా కోఆర్డినేటర్‌గా జి.ఇందువదన, కొమరవెల్లి ఫోన్ నెంబర్ 7093635234 నియమించారని చెప్పారు. వీరు ప్రతీ రోజు తక్కువ నమోదు అవుతున్న పాఠశాలలను పర్యవేక్షిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని యాజమాన్యాల పాఠశాలల విద్యార్థులు పాల్గొనవచ్చన్నారు.

## ఎస్పీని కలిసిన కాశీబుగ్గ సీఐ



**శ్రీకాకుళం,డిసెంబర్ 8 (నేడు న్యూస్):** కాశీబుగ్గ పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన వై.రామక్రిష్ణ సోమవారం జిల్లా పోలీసు కార్యా లయంలో ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డిని సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.


## మధ్యాహ్న భోజనం తనిఖీ



**ఎల్ఎన్‌పేట, డిసెంబర్8 (వార్త):** లక్ష్మీనర్సుపేట గ్రామంలో గల మోడల్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం, పాఠశాల పనితీరును మండల విద్యాశాఖ అధికారి కె.చంద్రమౌళి సోమవారం పరిశీలించారు. సిబ్బం దికి, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట పాఠశాల ప్రధా నోపాధ్యాయులు బి.రమాదేవి, దివ్యాంగ ఉద్యోగ సంఘం రాష్ట్ర నాయకుడు డా.ఎం.కె.మిశ్రో, రిసోర్సుపర్సన్ ఎస్.అచ్యుతరావు, ఉపాధ్యాయులు ఎన్.రామా రావు, పి.లక్ష్మణరావు, టి.ఉపేంద్ర పాల్గొన్నారు.

## మరుగునీరు శుద్ధి కేంద్రాల నిర్మాణానికి శంకుస్థాపన

**ఆమదాలవలస, డిసెంబర్8 (వార్త):** ఆమదాలవలస మండలంలోని చింతాడ, మన్నయ్యపేట, నందగిరిపేట, తిమ్మాపురం, కుద్దిరం ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన మరుగునీరు శుద్ధి కేంద్రాలను ఆమదాలవలస, శ్రీకాకుళం ఎమ్మెల్యేలు కూన రవికుమార్, గొండు శంకర్ సోమ వారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వచ్ఛ మున్సిపాలిటీ లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. 166.12 లక్షల నిధులతో పురపాలిక పట్టణాభివృద్ధి శాఖ, స్వచ్ఛంద కార్పొరేషన్ ద్వారా వీటి నిర్మాణం చేపడుతుందన్నారు. మురుగునీరును శుద్ధిచేసి వినియోగించుకునేందుకు ఈ కేంద్రాలు దోహదపడతాయని తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, స్థానిక ప్రజలు, అధికారులు పాల్గొన్నారు.




# అభ్యుదయం సైకిల్ యాత్ర విజయవంతం చేయండి

* ప్రజలను భాగస్వామ్యం చేయాలి
* గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన అవసరం
* ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి



**శ్రీకాకుళం,డిసెంబర్ 8(వార్త):** విశాఖపట్నం రేంజ్ డీఐజీ శ్రీ గోపీనాథ్ జట్టి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభ్యుదయం సైకిల్ యాత్రను విజయవంతం చేయాలని ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి కోరారు. మాదకద్రవ్యాల నిర్మూలన లక్ష్యంగా ఈ యాత్ర కొనసాగుతుందని తెలిపారు. ఈనెల 15న జేఆర్‌పురం నుంచి ఈ యాత్ర ప్రారంభమవుతుందని, 29న ఇచ్ఛాపురంలో ముగుస్తుందన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో సైకిల్ యాత్ర కార్యాచరణపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో అధికారులకు జిల్లా ఎస్పీ కెవి మహేశ్వరరెడ్డి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమం కోసం మినిట్-టు-మినిట్ ప్రోగ్రామ్ సిద్ధం చేసి, ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, పోలీసు సిబ్బంది, విద్యార్థులు, స్వచ్ఛంద సేవా సంస్థలు ప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా చూడాలన్నారు. 'డ్రగ్స్ ఫ్రీ ఏపీ డ్రగ్స్ ఫ్రీ శ్రీకాకుళం' నినాదంతో ముందుకు సాగాలన్నారు. డ్రగ్స్ నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని, గంజాయి నిర్మూలన పోలీసుల ఒక్కరిపని కాదని, ప్రతి పౌరుడి బాధ్యతన్నారు. ప్రజలు అందించే సమాచారం యువత భవిష్యత్తును కాపాడగలదన్నారు. పోలీసు, ప్రజల భాగస్వామ్యం బలపడితే మాదకద్రవ్యాల నిర్మూలన సాధ్యమవుతుందని తెలిపారు. డ్రగ్స్/గంజాయి రవాణా లేదా సరఫరా వంటి అక్రమ కార్యకలాపాలపై ఏవైనా సమాచారం ఉన్నట్లయితే టోల్-ఫ్రీ నంబర్ 1972, సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని ప్రజలకు హామీ ఇస్తున్నామన్నారు. యాత్ర పూర్తిస్థాయిలో ప్రజల్లో గంజాయి దుష్ప్రభావాలు, చట్టపరమైన శిక్షలు, వాటి ప్రభావాలు గురించి అవగాహన కల్పించేలా కార్యక్రమాలను నిర్వహించాలని, కార్యక్రమం అంతటా ఎవరికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు కేవీ రమణ, పి.శ్రీనివాసరావు, టౌన్ డీఎస్పీ వివేకానంద, టెక్కలి డీఎస్పీ డి.లక్ష్మణరావు, సీఐలు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.



## 12 నుంచి ధర్మశాలకు ఎఎస్ఎస్ అడ్వెంచర్ క్యాంప్

**శ్రీకాకుళం, డిసెంబర్ 8(వార్త):** ధర్మశాలకు ఎన్ఎస్ఎస్ అడ్వెంచర్ క్యాంప్-2025నకు ఈనెల 12 నుండి 21 వరకు విద్యార్థులు వెళుతున్నట్లు యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ డి.వనజ సోమవారం తెలిపారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ యూనివర్సిటీ, ఎచ్చెర్ల, శ్రీకాకుళం జాతీయ సేవా పథకం (ఎన్.ఎస్.ఎస్) విభాగం ఆధ్వర్యంలో, ఎన్.ఎస్.ఎస్ రీజనల్ డైరెక్టర్ ఆదేశాలమేరకు అటల్ బిహారి వాజ్ పేయ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మౌంటెనీరింగ్ అండ్ యాల్లీడ్ స్పోర్ట్స్, ధర్మశాల, హిమాచల్ ప్రదేశ్ వారు నిర్వహించబోవు ఎన్.ఎస్.ఎస్ అడ్వెంచర్ క్యాంప్-2025 పది రోజులపాటు ఉంటుందన్నారు. యూనివర్సిటీ పరిధిలో డిగ్రీ ఫైనల్ ఇయర్, పి.జి. మొదటి సంవత్సరం చదువుతున్న 10 మంది విద్యార్థులకు ఒక కంటింజెంట్ ప్రోగ్రాం అధికారిని నామినేట్ చేయడం జరిగిందన్నారు. ఎంపికైన వారిలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ యూనివర్సిటీకి చెందిన బూరవిల్లి హర్షవర్ధన్ (ఎం.బి.ఏ), పావడ సాంబశివ (ఎం.బి.ఏ), టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన డొంకాన యశ్వంత్ (బి.ఎస్సీ కంప్యూటర్ సైన్స్), కోట తరుణ్ రెడ్డి (బి.కాం), సవర రాఘవేంద్ర రావు (బి.ఏ), రొక్కం భార్గవి (బి.కాం), ఇసై మమత (బి.ఎస్సీ కంప్యూటర్ సైన్స్) కాశీబుగ్గ ఎస్.బి.ఎస్.వై.ఎం కళాశాలకు చెందిన పోతనపల్లి మానస (బి.ఎస్సీ), బెహర త్రిష (బి.ఎస్సీ) ఉన్నట్లు చెప్పారు. యూనివర్సిటీ ప్రతినిధిగా టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం అధికారి వి. ల్యూక్ పాల్ విద్యార్థులకు యూనివర్సిటీ కంటింజెంట్ ప్రోగ్రాం అధికారిగా వ్యవహరించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఆర్. రజిని ప్రోత్సాహంతో స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ సామ్రాజ్యలక్ష్మి సారథ్యంలో జరుతోందన్నారు. ఈ అడ్వెంచర్ క్యాంపులో పాల్గొంటున్న ప్రోగ్రాం అధికారి, విద్యార్థులను వైస్ చాన్సలర్ ప్రొ.బి.రజిని, యూనివర్సిటీ సిబ్బంది, ఆయా కళాశాలల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉత్సాహంగా అంతర పాఠశాల గ్రిగ్స్ క్రీడాపోటీలు

**ఆమదాలవలస, డిసెంబర్8 (వార్త):** ఆమదాలవలస పట్టణంలోని జూనియర్ కాలేజ్ ప్రాంగణంలో 69వ అంతర పాఠశాలల బాల, బాలికల గ్రిగ్స్ క్రీడా పోటీలను శాసన సభ్యులు, రాష్ట్ర పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ సోమ వారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని నింపేందుకు ఈ పోటీలు దోహదపడతాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. పోటీలు ఉత్సాహభరితంగా సాగాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# అర్జీదారులు సంతృప్తి చెందాలి

* జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్
* 169 అర్జీలు స్వీకరణ



**శ్రీకాకుళం, డిసెంబర్ 8(వార్త):** అర్జీదారులు అధికారులు ఇచ్చే సమాధానం పై సంతృప్తి చెందేలా ఉండాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదికలో ఆయన అర్జీదారుల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలకు సంబంధించి వివిధ శాఖల169 అర్జీలు స్వీకరించారు. అర్జీల స్వీకరణలో డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, డిఆర్డిఎ పిడి కిరణ్ కుమార్, ఇన్ చార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి లక్ష్మణమూర్తి, పలాస ఎయిర్ పోర్ట్ ప్రత్యేక అధికారి ఎం. వెంకటేశ్వరరావు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ

బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పాల్గొని ప్రతిజ్ఞ చేశారు. బాల్య వివాహాలు ఒక సాంఘిక దురాచారం నేరం. బాల్య వివాహాలు బాలికల విద్య, రక్షణ, ఆరోగ్యం, అభివృద్ధికి ఆటంకమే కాకుండా వారి కలలను సాకారం చేసుకునే అవకాశాలను దూరం చేస్తుంది. అందువల్ల, నేను ప్రతిజ్ఞ చేస్తున్నాను... బాల్య వివాహాలకు వ్యతిరేకంగా సాధ్యమైన ప్రతి ప్రయత్నం చేస్తాను. నా కుటుంబం, నా పరిసరాలు, నా గ్రామం, సమాజంలో బాల్య వివాహాలు జరగకుండా చూస్తాను. బాల్య వివాహం జరగడానికి చేసిన ఏ ప్రయత్నాన్నైనా పంచాయతీ, ప్రభుత్వ అధికారులకు తెలియపరుస్తాను. బాలల విద్య, భద్రత కోసం నా గళాన్ని వినిపిస్తాను, బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ సాకారానికి మద్దతు ఇస్తాననే ప్రతిజ్ఞ చేశారు. బాల్యవివాహాలకు వ్యతిరేకంగా పోస్టర్ ఆవిష్కరించారు.

### ఫిర్యాదులు పూర్తి స్థాయిలో పరిష్కరించాలి

ప్రజా ఫిర్యాదులు స్వీకరణ, పరిష్కారం కార్యక్రమంలో (పబ్లిక్ గ్రీవెన్స్) లో స్వీకరించే ప్రజా ఫిర్యాదులు పూర్తి స్థాయిలో పరిష్కరించాలిలని, నిర్లక్ష్యం వహించకుండా, త్వరితగతిన ఆయా ఫిర్యాదులపై విచారణ జరిపి అర్జీదారులు సంతృప్తి పొందేలా పూర్తి స్థాయిలో పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి పోలీసు అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల నమోదు పరిష్కార వేదిక కార్యక్రమంలో 62 మంది ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి, వారితో ముఖాముఖి మాట్లాడారు. ఫిర్యాదుదారుల సమస్యలను తెలుసుకొని పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఫిర్యాదుదారుల అర్జీలు, వారి వివరాలు సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ కాల్ (జూమ్ కాన్ఫరెన్స్) ద్వారా తక్షణమే సంబధిత పోలీసు అధికారులకు తెలియపరిచి చట్ట ప్రకారం చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజా ఫిర్యాదులు పట్ల అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, నిర్లక్ష్యం వహించకుండా త్వరితగతిన పరిష్కారం చూపాలని సూచించారు. మొత్తం 62 స్వీకరించగా అందులో కుటుంబ సమస్యలు, తగాదాలు, మోసపూరితమైనవి, ఆస్తి తగాదాలు, సివిల్, ఇతరత్రా అంశాలు ఉన్నాయి.





## దూసి రైల్వే స్టేషన్ కన్సల్టేటివ్ కమిటి సమావేశం

**ఆమదాలవలస, డిసెంబర్ 8 (వార్త):** దూసి రైల్వే స్టేషన్ కన్స ల్టేటివ్ కమిటి సమావేశం ఆదివారం నిర్వహించారు. దూసి రైల్వే స్టేషన్ అభివృద్ధి సమస్యలు, బొడ్డేపల్లి గేట్ వద్ద ఫ్లైఓవర్ నిర్మాణం, బరంపుర్, పూరి తిరుపతి ట్రైన్ హాల్ట్‌పై చర్చించారు. సమావేశంలో రైల్వే స్టేషన్ కన్సల్టేటివ్ కమిటి సభ్యులు చింతాడ అప్పారావు, చిగిలిపల్లి రాజేష్, గురుగుబెల్లి రాజశేఖర్, రైల్వే అధికారులు పాల్గొన్నారు.

## నిర్వహణ వైఫల్యం వల్లే ఇండిగోలో సంక్షోభం

* ఈ అంశాన్ని తేలిగ్గా తీసుకోవడం లేదు
* ఇకపై ఇటువంటి పునరావృత్తం కాకుండా చర్యలు
* ఇప్పటికే దర్యాప్తునకు ఆదేశించాం
* దేశంలో కొత్త విమానయాన సంస్థ ప్రారంభానికి ఇది మంచి తరుణం
* రాజ్యసభలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు



**శ్రీకాకుళం, డిసెంబర్ 8 (వార్త):** నిర్వహణ వైఫల్యం వల్లే ఇండిగో సంక్షోభం వచ్చిందని, సిబ్బందికి సంబంధించిన రోస్టరింగ్ విధానాన్ని సరిగా అమలుచేయలేదని దీనివల్ల సర్వీసులు రద్దుకు దారితీసిందని కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. 'ఇండిగో సంక్షోభం' నేపథ్యంలో పౌరవిమానయాన శాఖ మంత్రి సోమవారం పార్లమెంట్‌లో ప్రసంగించారు. ఈ వైఫల్యానికి ఏఎంఎస్ఎస్ సిస్టమ్ కారణం కాదన్నారు. డిసెంబర్ ఒకటిన రోస్టరింగ్ నిబంధనలకు సంబంధించి ఇండిగోతో సమావేశం నిర్వహించామని, ఆ సంస్థ ప్రతినిధులు లేవనెత్తిన సందేహాలపై మేం స్పష్టత ఇచ్చామని, అప్పుడు వారు ఎలాంటి సమస్యలను ప్రస్తావించలేదన్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు ఎయిర్‌లైన్‌తో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని, కొన్ని రోజులుగా ప్రయాణికులు ఎదుర్కొంటున్న తీవ్ర అంతరాయానికి చింతిస్తున్నానన్నారు. ఈ సమస్యను మేం తేలిగ్గా తీసుకోలేదని, ఇప్పటికే దర్యాప్తునకు ఆదేశించాం. భవిష్యత్తులో ఇతర ఎయిర్‌లైన్స్ నుంచి ఇలాంటివి పునరావృతం కాకుండా మా చర్యలు ఉండనున్నాయని స్పష్టం చేశారు. భారతదేశంలో కొత్త విమానయాన సంస్థ ప్రారంభం కావడానికి ఇదే మంచి తరుణమన్నారు. పోటీ సంస్థలు ఏర్పాటయ్యేలా చర్యలు జరపనున్నామని మంత్రి ప్రకటించారు. కాగా, ఇండిగో వ్యవహారంపై కేంద్రం ఇప్పటికే ఉన్నతస్థాయి విచారణకు ఆదేశించింది. కొద్దిరోజులుగా సేవల్లో అంతరాయానికి గల కారణాలను విచారించనుంది. బాధ్యులను గుర్తించి తగిన చర్యలు తీసుకుంటామని వెల్లడించింది. మొత్తం నలుగురు సభ్యులతో కూడిన కమిటీని పౌర విమానయాన శాఖ ఏర్పాటుచేసింది. ఈ కమిటీలో డీజీసీఏ జాయింట్ డైరెక్టర్ సంజయ్ కె.బ్రహ్మనే, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ అమిత్ గుప్తా, సీనియర్ ఫ్లైట్ ఆపరేషన్స్ ఇన్‌స్పెక్టర్ కెప్టెన్ కపిల్ మాన్‌గ్లిక్, ఫ్లైట్ ఆపరేషన్స్ ఇన్‌స్పెక్టర్ లోకేష్ రాంపాల్ ఉన్నారు. వీరు భవిష్యత్తులో ఎలాంటి అంతరాయాలు చోటుచేసుకోకుండా కొన్ని సిఫార్సులు కూడా చేయనున్నారు.

## సాయుధ దళాల పతాక నిధికి విరాళం

**విజయనగరం, డిసెంబర్ 8 (వార్త):** జాతీయ సాయుధ దళాల పతాక దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ ఆవరణలో సోమవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి సాయుధ దళాల పతాక నిధికి విరాళం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, దేశ రక్షణ కోసం ప్రాణాలను పణంగా పెట్టి సేవలు అందిస్తున్న సైనికులకు, మాజీ సైనికులకు, వారి వారి కుటుంబ సభ్యులకు పతాక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. యుద్ధాల్లో దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఆయన శ్రద్ధాంజలి ఘటించారు. దేశ భద్రత కోసం నిరంతరం కృషి చేస్తున్న సైనికుల సంక్షేమార్థం అందరూ వారి సామర్థ్యానికి తగ్గట్టు విరాళాలు అందించి, పతాక నిధికి సహకరించాలని కలెక్టర్ రాంసుందర్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ అధికారి ప్రసాద్ రావు మరియు సిబ్బంది, ఎన్‌సిసి అధికారులు, సిబ్బంది, మాజీ సైనికులు, వారి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546